## క్లుప్తంగా

### విజేతలకు అభినందనలు


విద్యార్థులను అభినందిస్తున్న డీఈఓ ప్రేమ్‌కుమార్

పూసపాటిరేగ: విజయవాడలో జరిగిన వేదిక మ్యాథ్స్ రాష్ట్ర స్థాయి పోటీలలో విజేతలుగా నిలిచిన ఓక్‌ల్యాండ్ పాఠశాల విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి నిమ్మక ప్రేమ్ కుమార్ గురువారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలకు చెందిన విద్యార్థులు నడుపూరి దీపిక, నవరి దుర్గాప్రసాద్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్ రవి, కరస్పాండెంట్ సీహెచ్ శ్రీనివాసరావు, చైర్మన్ శివన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

### హామీలు అమలు చేయాలి



జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు

పూసపాటిరేగ: ప్రధాని నరేంద్రమోదీ రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి. సూర్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక జాతీయరహదారి సర్వీస్ రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని.. రైతులపై ఉన్న 45 వేల కేసులు రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జి.పెంటరాజు, తాతారెడ్డి రమణ, అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ


నారాయణమ్మకు చెక్కు అందిస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు కనకసింహాచలం, తదితరులు

డెంకాడ: ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి ఆపద్బాంధవుడిలా ఆదుకుంటోందని డెంకాడ పీఏసీఎస్ అధ్యక్షుడు రొంగలి కనకసింహాచలం అన్నారు. అనారోగ్యానికి గురై చికిత్స చేయించుకున్న డెంకాడకు చెందిన వర్రి నారాయణమ్మకు సీఎం సహాయనిధి మంజూరైన రూ.25 వేల చెక్కును గురువారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పతివాడ గౌరి, వైఎస్సార్‌సీపీ నాయకులు పొండ్రంకి ఆదినారాయణ, కోరాడ నాగభూషణం పాల్గొన్నారు.

### బీజేపీ విధానాలు సరికాదు..


ప్రదర్శనలో పాల్గొన్న సీఐటీయూ నాయకులు

విజయనగరం ఫూల్‌బాగ్: రైతు, కార్మికులకు నష్టాన్ని చేకూర్చే విధంగా బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న విధానాలు సరికాదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎ. జగన్ మోహన్‌రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ కోట జంక్షన్ ఎన్టీఆర్ విగ్రహం నుంచి సింహాచలం మేడ వరకు గురువారం నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు, కార్మికులను ఇబ్బంది పెడుతూ, కార్పొరేట్ శక్తులను ప్రోత్సహిస్తున్న ప్రధాని మోదీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

### ఇంటింటా సంక్షేమ వెలుగులు..


లబ్ధిదారురాలికి ఇంటి పట్టా అందిస్తున్న నాయకులు

నెల్లిమర్ల రూరల్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఇంటింటా సంక్షేమ వెలుగులు విరజిమ్ముతున్నాయని ఏపీ టూరిజం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు రాంబార్కి రామారావు అన్నారు. మండలంలోని సీతారామునిపేటలో వలంటీర్లతో కలిసి గురువారం పర్యటించి సంక్షేమ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరిందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు పలికాలని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు జగనన్న ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు పరిసినాయుడు, వీఆర్వో శివ, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకో పార్కు..

- రూ. 1.50 కోట్లతో నగరంలో చిల్డ్రన్ పార్క్
- ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి


పార్కు శిలాఫలకం ప్రారంభిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, తదితరులు



పార్కులో చిన్నారుల సందడి

విజయనగరం: ఓ వైపు నగర ప్రజలకు అవసరమైన అభివృద్ధితో పాటు ఆహ్లాదకర వాతావరణం అందించేందుకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి చర్యలు తీసుకుంటున్నారు. నగరంలోని 17వ డివిజన్‌లో ఆధునీకరించిన నెహ్రూ పార్కును గురువారం ఆయన ప్రారంభించారు. కోటీ 50 లక్షల రూపాయలతో నెహ్రూ పార్కును ఆధునీకరించి పిల్లల కోసం ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. దీంతో ఈ పార్కు ప్రాధాన్యత సంతరించుకుంది. సాయంత్రం వేళల్లో పిల్లలు వచ్చి సరదగా ఆడుకునేందుకు ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రీడా సామగ్రి, ఇతర పరికరాలు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ, శిథిలావస్థకు చేరుకున్న నెహ్రూ పార్కును చిల్డ్రన్ పార్కుగా తీర్చిదిద్దామన్నారు. నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని చెప్పారు. అందులో భాగంగానే పార్కులు, చెరువులు, రహదారులు, ప్రధాన జంక్షన్లను అభివృద్ధి చేస్తూ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా నగరంలో మహిళా పార్కు ఏర్పాటు చేశామని, తాజాగా చిల్డ్రన్ పార్కు ఏర్పాటు చేయడం కూడా గొప్ప విషయమన్నారు. అన్ని వర్గాల ప్రజల సుఖసంతోషాలే ధ్యేయంగా నగరంలోని అన్ని వసతులు కల్పించామని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామన్నారు. అయితే పార్కుల పరిరక్షణ స్థానికుల దేనని స్పష్టం చేశారు. మన ఆస్తులను ఏ విధంగా కాపాడుకుంటామో.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సౌకర్యాలను ప్రజలు కూడా అదేవిధంగా జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. కార్పొరేషన్ స్థాయికి తగ్గట్టుగా నగరం రూపాంతరం చెందిందన్నారు. కార్యక్రమంలో కమిషనర్ ఎం.మల్లయ్యనాయుడు, ఫ్లోర్ లీడర్ ఎస్‌వీవీ రాజేష్, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, స్థానిక కార్పొరేటర్ ఆశపు సుజాత, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

# కళలకు తగిన ప్రాధాన్యం


కళావేదికను ప్రారంభిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: విద్యలకు నిలయమైన జిల్లా కేంద్రంలో కళలకు తగిన ప్రాధాన్యం కల్పిస్తున్నామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 8వ డివిజన్ పరిధిలో ఉన్న అయ్యకోనేరు దక్షిణగట్టు ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన కళావేదికను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళావేదికకు స్థానికుల కోరిక మేరకు ఆదిభట్ల నారాయణదాసు పేరు పెట్టాలని అధికారులకు సూచించారు. కళాకారులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో కళావేదికను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో కేఏపీ రాజు, బుచ్చిరాజు, మండపాక రవి, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.మూర్తి, ఎ.కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సౌకర్యాలు

- నగర మేయర్ వి.విజయలక్ష్మి


మాట్లాడుతున్న మేయర్ విజయలక్ష్మి

విజయనగరం: నగర ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని మేయర్ వి. విజయలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో మేయర్ విజయలక్ష్మి అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పొందుపరిచిన అంశాలకు కమిటీ సభ్యులు ఆమోదం తెలిపారు. అనంతరం ఫ్లోర్‌లీడర్ ఎస్‌వీవీ రాజేష్ మాట్లాడుతూ, అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సమావేశంలో కమిషనర్ ఎం. మల్లయ్యనాయుడు, అసిస్టెంట్ కమిషనర్ సీహెచ్ తిరుమలరావు, స్టాండింగ్ కమిటీ సభ్యులు పట్నాన పైడిరాజు, పిన్నింటి కళావతి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు


క్రాస్‌ప్రోగ్రాం వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ కల్యాణి, తదితరులు


విజయనగరం రూరల్: వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ అప్పలనాయుడు

పూసపాటిరేగ: వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీపీ మహంతి కల్యాణి అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో క్రాస్‌ప్రోగ్రాం వాహనాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, మండల పరిధిలోని అన్ని గ్రామాలలో తాగునీటి బోర్లు, బావులు, వాటర్ ట్యాంకులకు మరమ్మతులు చేపడతామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.రాధిక, జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

**నీటి ఎద్దడి నివారణకు చర్యలు ..**

విజయనగరం రూరల్: మండలంలోని 13 గ్రామ సచివాలయాల పరిధిలో ఉన్న 22 గ్రామ పంచాయతీల్లో క్రాస్‌ప్రోగ్రాం ద్వారా వేసవిలో నీటి ఎద్దడి నివారణకు కృషి చేస్తామని విజయనగరం ఎంపీపీ మామిడి అప్పలనాయుడు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద క్రాస్‌ప్రోగ్రాం వాహనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, ప్రజలు తాగునీటి ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో ఉన్న సుమారు 500 బోర్లకు మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గంటా వెంకటరావు, ఈఓపీఆర్డీ డి.తిరుపతినాయుడు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ భవానీ, బోర్ మెకానిక్ ఆదినారాయణ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### అలసత్వం తగదు...


కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ భాస్కరరావు

విజయనగరం ఫోర్ట్: కంటి సమస్యల పట్ల అలసత్వం వహించరాదని డీఎంహెచ్ఓ భాస్కరరావు అన్నారు. ప్రపంచ గ్లకోమా వారోత్సవాల్లో భాగంగా పుష్పగిరి కంటి ఆస్పత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ, గ్లకోమా వ్యాధిని త్వరగా గుర్తించాలన్నారు. 40 ఏళ్లు దాటిన వారు ఏడాదికి ఒకసారి కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. సమస్య ఉన్న వారు తగిన వైద్యసేవలు పొందాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ బి. శివప్రసాద్, పీఎంఓ తారకేశ్వరరావు, పుష్పగిరి కంటి ఆస్పత్రి మేనేజర్ రాజేశ్వరరావు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో మరిన్ని ఆధునిక బస్ షెల్టర్లు




ఎత్తుబ్రిడ్జి వద్ద నిర్మించిన ఆధునాతన బస్ షెల్టర్, (ఇన్‌సెట్లో) బస్ షెల్టర్‌ను ప్రారంభిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న విజయనగరంలో రానున్న రోజుల్లో మరిన్ని ఆధునిక బస్ షెల్టర్లను ఏర్పాటు చేస్తామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎత్తుబ్రిడ్జి నుంచి ఇందిరానగర్ వెళ్లే ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్సుషెల్టర్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బస్‌షెల్టర్ ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా నిలుస్తుందని చెప్పారు. నగరంలోని ప్రధాన జంక్షన్లను ఆధునీకరించినట్లు తెలిపారు. నగరానికి ప్రవేశ మార్గమైన ఎత్తుబ్రిడ్జి డౌన్ నుంచి మయూరి జంక్షన్, అంబేడ్కర్ జంక్షన్ వంటి ప్రాంతాలను అభివృద్ధి చేస్తూ వచ్చామన్నారు. కార్యక్రమంలో మేయర్ వి. విజయలక్ష్మి, జోనల్ ఇన్‌చార్జ్‌లు బొద్దాన అప్పారావు, మారం బాల బ్రహ్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జీవీ రంగారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు భోగాపురపు రవిచంద్ర, బాలి ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు


క్రాష్‌ప్రోగ్రాం వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, తదితరులు

డెంకాడ: మండలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు అన్నారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయం వద్ద క్రాస్‌ప్రోగ్రాం వాహనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలో 559 చేతి బోర్లు ఉన్నాయని, పాడైన వాటి వివరాలు తెలియజేస్తే మరమ్మతులు చేపడతామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు బడ్డుకొండ ప్రదీప్, ఎంపీడీఓ లవరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బి.ప్రవీణ్‌శంకర్, జేసీఎస్ కన్వీనర్ సారిక గౌరి, తదితరులు పాల్గొన్నారు.

### విజేతలకు బహుమతులు


హౌసీ విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

విజయనగరం టౌన్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వాజీ చానల్ నిర్వహించిన హౌసీ విజేతలకు గురువారం బహుమతులు అందజేశారు. వాజీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో యువ వ్యాపారవేత్తలు కరుణాకర్, పెంటపాటి విజయ్ మాట్లాడుతూ.. వాజీ చానల్ 30 ఏళ్లుగా పారదర్శకమైన వార్తలు ప్రసారం చేయడంతో పాటు హౌసీ వంటి పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేయడం గొప్ప విషయమన్నారు.

# షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల కోడ్ అమలు

- జేసీ కార్తీక్


మాట్లాడుతున్న జేసీ కార్తీక్

విజయనగరం అర్బన్: ఎన్నికల షెడ్యూల్ విడుదలైన రోజు నుంచి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని విజయనగరం నియోజకవర్గ ఆర్‌ఓ, జేసీ కె.కార్తీక్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో విజయనగరం నియోజకవర్గ స్థాయి ఎన్నికల అధికారులు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల విధులు, మోడల్ కోడ్, తదితర అంశాలపై ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలను క్షుణ్ణంగా చదవుకోవాలని సూచించారు. ఎంసీసీ బృందాలు ఎన్నికల ఫిర్యాదులపై తక్షణ నిర్ణయం తీసుకోవాలన్నారు. ప్రతిరోజూ ఎంసీసీ అమలుపై నివేదికలను పంపించాలని తెలిపారు. సమావేశంలో ఏఈఆర్‌ఓలు రత్నం, విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ మల్లయ్యనాయుడు నియోజకవర్గానికి కేటాయించిన ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాయీ బ్రాహ్మణుల మద్దతు వైఎస్సార్‌సీపీకే


- సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామేశ్వరపు రామారావు


సమావేశంలో మాట్లాడుతున్న రామేశ్వరపు రామారావు


హాజరైన నాయీ బ్రహ్మణులు

విజయనగరం: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా బరిలో దిగనున్న కోలగట్ల వీరభద్రస్వామిని గెలిపించుకుంటామని నాయీ బ్రాహ్మణ సంఘ సభ్యులు తెలిపారు. గురువారం స్థానిక కంటోన్మెంట్ వద్ద గల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్‌లు కోలగట్ల తమ్మన్నశెట్టి, డాక్టర్ వీఎస్ ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో నాయీ బ్రాహ్మణులకు ఎటువంటి మేలు జరగలేదన్నారు. పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ అధికారం చేపట్టాక జగన్ మోహన్‌రెడ్డి నెరవేరుస్తున్నారని చెప్పారు. తమ సామాజికవర్గాన్ని కించపరిచేలా పిలవకుండా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావడం అభినందనీయమన్నారు. కోలగట్ల వీరభద్రస్వామికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. జోనల్ ఇన్‌చార్జ్‌లు కోలగట్ల తమ్మన్నశెట్టి, డాక్టర్ వీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ.. అన్నివర్గాల ప్రజలకు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే రానున్న ఎన్నికల్లో విజయ సోపానాలుగా నిలుస్తాయని చెప్పారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణుల సంక్షేమ సంఘ జిల్లా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్‌లు తమ్ము, తదితరులు పాల్గొన్నారు.

### గ్రామీణ ప్రాంతాల్లో పోలీసు కవాతు


ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

విజయనగరం క్రైమ్: పట్టణ పరిధిలోని పలు గ్రామాల్లో పోలీసులు గురువారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ ఎం. శ్రీనివాసరావు, ఎస్సైలు వాసుదేవ్, శ్యామల మాట్లాడుతూ, ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. వీటీ అగ్రహారం, బీసీ కాలనీ, కొత్త మజ్జిపేట, తదితర ప్రాంతాల్లో కవాతు సాగింది.

# ప్రకృతి వ్యవసాయం అలవర్చుకోవాలి


అవగాహన కల్పిస్తున్న ఉత్తర కోస్తా రీజనల్ అధికారి ప్రకాశరావు

నెల్లిమర్ల రూరల్: ప్రకృతి వ్యవసాయాన్ని రైతులు అలవర్చుకోవాలని ఆ విభాగం ఉత్తర కోస్తా రీజనల్ అధికారి ప్రకాశరావు సూచించారు. మండలంలోని ఒమ్మి గ్రామంలో రైతులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు తమకు అందుబాటులో ఉన్న వనరులతోనే ద్రావణాలు తయారు చేసుకోవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయం వల్ల నేల సారవంతమవుతుందని చెప్పారు. అనంతరం రైతులకు కషాయాల తయారీపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ విభాగం ప్రతినిధులు గాయత్రి, రామలక్ష్మి పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ సురేష్‌బాబు


చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ సురేష్‌బాబు


సమావేశానికి హాజరైన మహిళలు

నెల్లిమర్ల: మహిళలకు ఆర్థిక స్వావలంబన కలిగించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ సురేష్‌బాబు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వైఎస్సార్ చేయూత నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లిమర్ల మండల, నగర పంచాయతీకి చెందిన లబ్ధిదారులకు రూ. 11.5 కోట్ల చెక్కులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలనూ అమలు చేశారని కొనియాడారు. ముఖ్యంగా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో పథకాలన్నీ వారికే అందజేశారని చెప్పారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, అందుతున్న సంక్షేమాన్ని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రతిపక్షాల మాటలు నమ్మకుండా రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. సంక్షేమ పథకాల కోసం జగన్ మోహన్‌రెడ్డి 130 సార్లు బటన్ నొక్కారని.. ఆయన కోసం రానున్న ఎన్నికల్లో రెండు సార్లు బటన్ నొక్కాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు నెక్కల నాయుడుబాబు, ఎంపీపీ అంబళ్ల సుధారాణి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ళ శ్రీరాములనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు చనమళ్ల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీలు సారికి వైకుంఠంనాయుడు, పతివాడ సత్యనారాయణ, నగర పంచాయతీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, పూసపాటిరేగ ఏఎంసీ చైర్మన్ చిక్కాల అరుణకుమారి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ, పలు కార్పొరేషన్ల డైరక్టర్లు రేగాన శ్రీనివాసరావు, నాపాడ శ్రీనివాసరావు, మద్దిల వాసు, ఎంపీడీఓ జి.రామారావు, నగర పంచాయతీ కమిషనర్ పి. బాలాజీప్రసాద్, ఈఓపీఆర్డీ కె.సింహాద్రి, సత్యనారాయణ, మెప్మా సీఎంఎం డి. గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.